అభివృద్ధి పనులు ప్రారంభం

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ మీనా

నేరేడ్‌మెట్,ఏప్రిల్ 2: డివిజన్ పరిధి యాప్రాల్‌లో రూ.6కోట్ల నిధులతో నిర్మించతలపెట్టిన ఎస్ఎన్‌డీపీ బాక్స్ డ్రైన్ పనులను బుధవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ మీనాతో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లా డుతూ నియోజకవర్గంలో వాడవాడల అభివృద్ధి పనులు జరి గేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందు కుగాను నిధులు మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కరంచంద్, బీఆర్ఎస్ నాయ కులు మధుసూదన్‌రెడ్డి, చిందం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉచిత సేవలను వినియోగించుకోవాలి

రోగులను పరామర్శిస్తున్న సీఎంఆర్ చైర్మన్ గోపాల్ రెడ్డి

మేడ్చల్, ఏప్రిల్ 2: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయ లోని సీఎంఆర్ మెడికల్ కళాశాల వైద్యశాల ఆధ్వర్యంలో అంది స్తున్న ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని చైర్మన్ గోపాల్ రెడ్డి అన్నారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రోగు లను బుధవారం ఆయన పరామర్శించి, బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడే ళ్లుగా సీఎంఆర్ హాస్పిటల్‌కి వచ్చే రోగులకు ఉచితంగా వైద్యం చేస్తున్నామన్నారు. వివిధ రకాల పరీక్షలు , సర్జరీలు,సిటీ, అల్ట్రా సౌండ్ స్కానింగ్‌లు కూడా ఉచితంగా చేస్తున్నామన్నారు. త్వరలో ఎంఆర్ఐ సేవలు కూడా అందుబాటులోకి రానున్నా యని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని ఆయన కోరారు.

బోరు మోటారు బిగింపు

రామంతపూర్, ఏప్రిల్ 2 : చిల్కానగర్ డివిజన్ లోని ఇంది రానగర్‌లో వాటర్ బోరు పనులను బుధవారం కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ పరిశీలించారు.అనంతరం బిగించిన వాటర్ బోరును ప్రారంభించారు. కార్యక్రమంలోడీఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక,వర్క్ ఇన్‌స్పెక్టర్ కేదార్, కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ ప్రధాన కార్యదర్శి, బాలు, కాలనీ సభ్యులు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు మృతి

ఉప్పల్, ఏప్రిల్ 2 : బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిట కోర్ అశోక్ గుండెపోటుతో బుధవారం అకాల మరణం చెంద డంతో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎమ్మెల్యే సోదరుడు నీలంరెడ్డి బుధవారం అశోక్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

హౌస్ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

ఉప్పల్, ఏప్రిల్ 2 : హెచ్‌సీయూ భూములను కాపాడుకుం టామని సేవాలాల్ సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు సంజీవ్ నాయక్ అన్నారు. నాచారంలో బుధవారం సంజీవ్ నాయక్‌ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ హౌస్ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని పేర్కొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌కు ఘన నివాళి

కలెక్టరేట్‌లో సర్దార్ పాపన్న వర్ధంతి పాల్గొన్న డీఆర్‌వో హరిప్రియ, కల్లుగీతా కార్మిక సంఘం

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 2: వెనుకబడిన తరగతుల అభి వృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో బుధవారం సర్దార్ పాపన్న జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రప టానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో డీఆర్‌వో హరిప్రియ, ఏవో ఎల్.రామ్మోహన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిఝాన్సీరాణి , ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్, కోశాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా కల్లుగీతా కార్మిక సంఘం అధ్యక్షుడు వెంకట నర్సయ్య, సంఘం నాయకులు, ప్రతినిధులు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మల్లాపూర్ : ఓల్డ్ మల్లాపూర్‌లో సర్వాయి పాపన్న గౌడ్ విగ్ర హానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, స్థానిక నాయకులు

రామంతపూర్: చిల్కానగర్ డివిజన్‌లో పాపన్న విగ్రహం వద్ద సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న పాపన్న సేన ప్రతినిధులు.

ఘట్‌కేసర్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్, బీజేపీ నాయకులు

పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

కుషాయిగూడలోని అన్నపూర్ణ ఎస్టేట్ వద్ద ఉన్న రేషన్‌షాప్‌లో సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్, ఏప్రిల్ 2: పథకాలను ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నా రు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని బుధవారం కుషాయిగూడలోని అన్నపూర్ణ ఏస్టేట్ వద్ద గంపకృష్ణ రేషన్‌షాప్ వద్ద సన్న బియ్యం పథ కాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

ఉప్పల్: నాచారం డివిజన్ పరిధిలోని సాధన మానసిక వికలాంగుల ఇనిస్టిట్యూట్‌లో వరల్డ్ అటి జం డే కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి హాజరైనారు.కార్యక్రమంలో పార్టీ గ్రేటర్ నా యకులు సాయి జెన్ శేఖర్, ఫౌండర్ రాజు, డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, పార్టీ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, నాగేశ్వర్ రావు, గోపాల్ రెడ్డి, సురేఖ రెడ్డి, కార్యదర్శి మధు సుధన్ రెడ్డి, విద్యార్థులు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ

కాప్రా: సికింద్రాబాద్ నియోజకవర్గంలో నిర్వ హించే తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ సమావేశా నికి సంబంధించిన పోస్టర్‌ను సైనిక్ పురి లోని ఎమ్మెల్యే నివాసంలో బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి, కొండ

సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కీసరలోని రేషన్ షాప్‌లో సన్నబియ్యం పంపిణీని పరిశీలిస్తున్న ఆర్డీవో వెంకటఉపేందర్‌రెడ్డి

స్వామి, తాడూరి గగన్ కుమార్, జానకి రెడ్డి, దొమ్మాటి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపును తనిఖీ చేసిన ఆర్డీవో

కీసర: సన్నబియ్యంను ప్రతి ఒక్కరు తీసుకెళ్లా లని ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని రేషన్‌షాప్‌లో ఇస్తున్న సన్న బియ్యం పంపిణీని బుధవారం ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డులున్న వారందరికి రేషన్ షాప్‌ల ద్వారా ఈ సన్న బియ్యాన్ని ప్రభుత్వం ఇస్తుందన్నాడు. డీలర్లు దుకాణాల్లో అందుబాటులో ఉండి ప్రజలకు సన్నబియ్యం అందేలా చూసుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు.

పంచాయతీ కార్మికుల ధర్నా

శామీర్ పేట్, ఏప్రిల్ 2 : గ్రామ పరిశుభ్రతకు ఎండనక, వాననక శ్రమిస్తున్న తమకు జీతాలు ఇవ్వకపోతే తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని సీపీఎం నాయకుడు వై.ఎల్లయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మండలంలోని లాల్‌గడి మలక్‌పేట్ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ సిబ్బందికి 4 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని పంచాయతీ కార్యాలయం బుధవారం ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, ఆరోగ్యం, రాజు, మహేశ్, హరి కృష్ణ, శంకర్, సాయమ్మ, కమలమ్మ, లావణ్య, రా ములమ్మ, దేవమ్మ, ప్రమీళ, జయమ్మ, యాదమ్మ పాల్గొన్నారు.

గృహిణి అదృశ్యం

రేణుక (ఫైల్)

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 2 : గృహిణి అదృశ్యమైన ఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సైదులు కథనం ప్రకారం..జేజేనగర్‌లో నివాసం ఉంటున్న అన్నబోయిన సుధాకర్, రేణుక (38) భార్యా భర్తలు. భార్యాభర్తలు గొడవ పడ్డారు. దీంతో భార్య మనస్తాపం చెంది ఈనెల 1న ఇంటి నుంచి బయటికి వెళ్లింది. ఈ రోజు వరకు తిరిగి ఇంటికి చేరుకోలేదు. కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లభిం చలేదు. కుటుంబ సభ్యులు బుధవారం నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారిస్తామని చెప్పారు.

చెరువు శిఖం భూమిలో నిర్మాణాల తొలగింపు

మేడ్చల్, ఏప్రిల్ 2: చెరువు శిఖం భూమిని కబ్జా చేసి వెంచర్ కోసం నిర్మించి న ప్రహరీని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు బుధవారం తొలగించారు.గౌడ వెల్లి రెవెన్యూకు సంబంధించిన భూమి మేడ్చల్ పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్, శిఖంలో ఉంది. గతంలో ఇరిగేషన్ అధికారులు సర్వే చేసి, హద్దులు పాతారు. ఆ హద్దులను ఓ వెంచర్ నిర్వాహకులు తొలగించి, మట్టితో పూడ్చివేస్తూ వచ్చారు. ఈ విషయంలో ఫిర్యాదులు రావడంతో రెవెన్యూ, ఇరిగేషన్ అధి కారులు జేసీబీతో ఎఫ్‌టీఎల్, శిఖం భూమిలోని నిర్మాణాలను తొలగించారు.

జేసీబీతో చెరువు శిఖంలో నిర్మాణాల తొలగింపు

చెరువు నీరు వృథా

ప్రైవేట్ వెంచర్‌లోకి చేరిన చెరువు నీరు

మేడ్చల్, ఏప్రిల్ 2:మేడ్చల్ పెద్ద చెరువు నీటిని వృథాగా వదిలి వేస్తున్నారు. తూంలు తెరవడంతో భారీగా నీరు కట్ట కింద వైపు వెళ్తుంది.ఇలా వెళ్లే నీరు పంటల కోసం వదిలితే ప్రయోజనకరమే కానీ వృథాగా వెళ్తున్నాయి. ఆ నీరంతా చెరువు కింది భాగంలో ఉన్న ప్రైవేట్ వెంచర్లలోకి చేరుతున్నాయి.ఇది ఇలాగే కొనసాగితే నిండు కుండలా ఉన్న చెరువు ఖాళీ అయ్యే ప్రమాదం ఉంది. అదే గనుక జరిగితే చెరువు పరిసర ప్రాంతాల్లో ఉన్న కిందిబస్తీ, సంతో షిమాత ఆలయం, పాత గ్రామ పంచాయతీ, ఎన్‌జీవో

తూం నుంచి బయటకు వెళ్తున్న నీరు

ఎస్ కాలనీ తదితర ప్రాంతాల్లోని బోరుబావులుఎండిపో యేందుకు అస్కా రం ఉంటుంది. ఇప్పటికే మేడ్చల్ పట్ట ణంలో నీళ్లు దొరకక అల్లాడిపోతుంటే ఉన్న నీళ్లను వృథాగా వదలడం ఏమిటని పలువురు స్థానికులు ప్రశ్ని స్తున్నారు. ఒక్కోట్యాంకర్ నీటిని రూ.500 నుంచి రూ.600 కు కొంటున్న తరుణంలో వేలాది ట్యాంకర్ల నీటిని వృథాగా వదిలివేయడం దారుణం అంటున్నారు. చేపలను పట్టేందుకు నీటిని ఇలా వృథాగా పదిలివేస్తున్నా రని పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి, నీ టి వృథాను అరికట్టాలని వారు కోరుతున్నారు.

తప్పుడు పత్రాలతో ఇంటి నిర్మాణానికి అనుమతి

మల్కాజిగిరి,ఏప్రిల్ 2: తప్పుడు పత్రాలతో ఇంటి నిర్మాణానికి మల్కా జిగిరి సర్కిల్ అధికారులు అనుమతి ఇచ్చారని బాధితులు ఆరోపిం చారు. సర్కిల్ కార్యాలయం వద్ద వారు బుధవారం విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితుడు మహర్షి మాట్లాడుతూ నేరేడ్‌మెట్ డివిజన్ శక్తినగర్ సర్వే నంబర్ 211లోని సుమారు 2వేల గజాల స్థలాన్ని తప్పుడు పత్రాలతో కబ్జాదారులు దరఖాస్తు చేసుకున్నా రని అన్నారు. డాక్యుమెంట్‌లో ఒక ఇంటి నంబర్ ఉందని, మరో ఇంటి నంబర్ పై అనుమతులు తీసుకున్నారని అన్నారు. జోనల్ అధికారులు ఎటువంటి విచారణ జరపకుండా అనుమతులు ఇచ్చారని, వెంటనే విచారణ జరిపి ఇంటి నిర్మాణ అనుమతులు రద్దు చేయాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు.ఇప్పటికే దీనిపై ఫిర్యాదులు చేశామని అన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

జవహర్‌నగర్, ఏప్రిల్ 2: రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని జవహర్‌నగర్ కమిషనర్ ఎన్.వసంత బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ మేరకు మీసేవలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు సంబంధిత డాక్యుమెంట్స్‌ను కార్పొరేషన్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ఈనెల 14వరకు దరఖాస్తు చేసుకునే సమయం ఉందని తెలిపారు.

వాటర్ ట్యాంకర్ బోల్తా.. వ్యక్తికి గాయాలు

కీసర, ఏప్రిల్ 2: వాటర్ ట్యాంకర్ బోల్తా పడి ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. పోలీసుల కథనం ప్రకారం..బొమ్మాలరామారం మండ లం మునీరాబాద్ గ్రామానికి చెందిన సత్యనారాయణ వాటర్ ట్యాంకర్ ద్వారా ఔటర్‌రింగ్ రోడ్డులో మొక్కలకు నీళ్లు పోస్తాడు. బుధవారం వాటర్ ట్యాంకర్‌తో మొక్కలకు నీళ్లు పోస్తుండగా ప్రమాదవశాత్తు కరీంగూడ సర్వీసు రోడ్డులో వాటర్ ట్యాంకర్ బోల్తా పడింది. దీంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. 108 అంబులెన్స్‌లో నగరంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు చికిత్స నిమిత్తం తరలించారు.

ఇంజినీరింగ్ విద్యార్థి అదృశ్యం

పోచారం,ఏప్రిల్2: స్నేహితుడి రూంకు వెళ్లిన విద్యార్థి అదృ శ్యమయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం.. జి.అజితేష్(20) పోచారం మున్సిపాలిటీలోని శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాలలో ఈఈఈ మూడో సంవత్సరం చదువుతూ తన క్లాస్‌మెంట్‌తో కలిసి ఓ గదిలో ఉంటున్నాడు. గతనెల23న తన స్వస్థలమైన కరీంనగర్‌కు వెళ్ళి నాలుగు రోజులు అక్కడే ఉండి 28న కాలేజ్‌కు వెళ్ళుతున్నానని చెప్పి బయలు దేరి యంనంపేట్‌లోని స్నేహి తుల గదికి చేరుకొని మరుసటి రోజు 29న సినిమాకు వెళ్ళుతు న్నానని చెప్పి వెళ్ళిపోయిన విద్యార్థి తిరిగి రాకపోవడంతో, తండ్రి అతని ఫోన్‌కు ఫోన్ చేయగాస్విచ్చాప్ అని రావడంతో తండ్రి జి.రామకృష్ణ పోచారం పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశాడు . పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన ప్రజలు

దుండిగల్, ఏప్రిల్ 2: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నా మని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీ ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. దుండిగల్ మున్సిపా లిటీ పరిధి, శంభీపూర్ లోని కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల ప్రజలు బుధవారం ఆయనను కలిశారు. ఈ సంద ర్భంగా పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వాటిని పరిష్కరించాలని విన్నవించారు. ఇందుకు రాజు సానుకూలం గా స్పందించి.. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తు న్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమ స్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధం గా ఈ నెల 6న పలు ప్రాంతాల్లో జరగనున్న శ్రీ రామ నవమి ఉత్సవాల వేడుకల్లో పాల్గొ నాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మాదాపూర్, ఏప్రిల్ 2: గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్య మైన సం ఘటన బుధవారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీ సుల కథనం ప్రకారం.. మా హైటెక్ సిటీ పవర్ టవర్ ఎదురుగా ఫ్లై ఓవర్ కింద గుర్తు తెలియని మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి చూ డగా మృతి చెందినట్లు గుర్తించారు. పోలీసులు మృతదేహాన్ని శవప రీక్ష నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేస్తున్నారు. .

ఘట్‌కేసర్‌లో బాలిక కిడ్నాప్ కలకలం

ఘట్‌కేసర్, ఏప్రిల్ 2: ఘట్‌కేసర్ పట్టణంలో 10 సంవ త్సరాల బాలికను గుర్తు తెలియని అగంతకులు అపహరిం చుకుపోయారనే వదంతులు కలకలం రేపాయి. ఘట్‌కేసర్ పోలీసులు, బాధితులు తెలిపిన వివరాలు..పట్టణంలోని మాధవరెడ్డి పై ఓవర్ బ్రిడ్జి సమీపంలో యాదాద్రి-భువన గిరి జిల్లా భువనగిరిలోని హనుమాన్ వాడకు చెందిన గుంజ ప్రవంతి, రాజశేఖర్ కూతురు గణాశ్రీ, కుమారుడితో ఘట్‌కేసర్ పట్టణానికి వచ్చి కూలీ పనులు చేస్తున్నారు. వారి కూతురు గణాశ్రీ(10) బుధవారం మధ్యాహ్నం 12 గంట ల నుంచి కనిపించకుండా పోయింది. కూలీ పనులకు వెళ్లిన తల్లికి విషయం తెలియడంతో ఇంటికి వచ్చి అంతటా వెతి కినా ఫలితం లేకపోవడంతో ఘట్‌కేసర్ పోలీసులను ఆశ్ర

గణాశ్రీ (ఫైల్)

యించి ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పట్టణంలోని సీసీ కెమెరాలను పరిశీలించారు. తమ సొంత కూతురు అని ఒకసారి, దత్తత తీసుకుని సాదుకుంటున్నా మని మరోసారి తల్లిదండ్రు లు పొంతనలేని సమాధానా లు చెప్పుతుండటంతో పోలీ సులు లోతుగా విచారిస్తున్నారు. అప్పుడప్పుడు ఇంట్లో నుంచి వెళ్లివస్తుంటుందని చెప్పటంతో వేచి చూస్తున్నారు. బాలిక అదృశ్యం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తు న్నట్లు పోలీసులు తెలిపారు.

‘బీవీఆర్ఐటీ’లో సాంకేతిక సాంస్కృతిక ఉత్సవం

దుండిగల్, ఏప్రిల్ 2: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, బాచు పల్లి, రాజీవ్ గాంధీనగర్ సమీపం లోని బీవీఆర్ఐటీ మహిళా ఇంజినీ రింగ్ కళాశాలలో బుధవారం సిన ర్జీయ-2025 పేరిట సాంకేతిక, సాంస్కృతిక ఉత్స వం ఘనంగా జరి గింది. వేడుకల్లో దేశవ్యాప్తంగా ఉన్న పలు మహిళా ఇంజినీరింగ్ కళాశాల లకు చెందిన సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వేడుకకు వి ఎనేబుల్, వీ హబ్ డైరెక్టర్ విజయ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డుతూ.. మహిళా విద్యార్థులు ప్రతి సమస్యను ఒక అవకాశంగా తీసుకుని దానికి పరిష్కారాలు కనుగొనేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు సాంకేతికతను నేర్చుకుని తమకు తాము అభి వృద్ధి చేసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కేవీఎన్ సునీత, సినర్జీయ-2025 కన్వీ నర్ డా, మాలతి మాట్లాడుతూ.. ఇటువంటి సాంకేతిక సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణ తో విద్యార్థుల్లో పోటీ భావాన్ని పెంపొందిం చేందుకు తోడ్పాటును అందిస్తుందన్నారు.

సాంకేతిక ఉత్సవంలో విద్యార్థులు

మొత్తం మూడు రోజులపాటు జరగనున్న వేడుకల్లో సుమారు 35 ఈవెంట్లు జరుగుతా యని తెలిపారు. ఇందులో రోబోటిక్స్, ఏఆ ర్‌అండ్‌ఈఆర్, త్రీడీ ప్రింటింగ్, లాట్, ఆర్టిఫి షియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలపై పోటీలు నిర్వ హించనున్నట్లు తెలిపారు.

మతిస్థిమితం లేని వృద్ధురాలు అదృశ్యం

దానమ్మ(ఫైల్)

దుండిగల్, ఏప్రిల్ 2: మతి స్థిమితంతో బాధపడుతున్న ఓ వృద్ధురాలు అదృశ్యమైన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చిం ది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గాజులరామారం సర్కిల్, సూరారం డివి జన్ పరిధిలోని స్కందానగర్‌లో చేజర్ల శ్రీను నివాసం ఉంటున్నాడు. శ్రీను తన భార్యా పిల్లలతో కలిసి ఇంట్లోని ఫస్ట్ ఫ్లోర్‌లో వాసం ఉంటుండగా తల్లి దానమ్మ గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉం టుంది. ఈ నేపథ్యంలో బుధవారం సా యంత్రం దానమ్మ ఇంట్లో లేకపోవడంతో శ్రీను .. పరిసర ప్రాంతా ల్లో, బంధువుల వద్ద ఆరా తీసినా ఆచూకీ లభించ లే దు. దీంతో బుధవారం పోలీ సులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

శివాలయ పరిసరాల్లో రోడ్డు వేయాలి..

బాలానగర్, ఏప్రిల్ 2 : ఫతేనగర్ డివిజన్, శివాలయం పరి సరాల్లో రోడ్డు వేయాలని కోరుతూ స్థానికులు బుధవారం కార్పొ రేటర్ పండాల సతీశ్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. బుధవారం స్థానికుల కోరిక మేరకు శివాలయం రోడ్డులో కార్పొ రేటర్ సతీశ్ గౌడ్ ప ర్యటించి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు వేయాలని స్థానికులు కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్థానికుల విజ్ఞప్తి మేరకు శివాలయ పరి సరాల్లో సరైన రోడ్డు మార్గం నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు.

ప్రజల అవసరాలు గుర్తించని కాంగ్రెస్ ప్రభుత్వం

వెంకటాపురం డివిజన్ సుభాష్‌నగర్‌లో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ శ్రీధర్

మల్కాజిగిరి, ఏప్రిల్ 2: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవసరాలు గుర్తించడం లేదని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం వెంక టాపురం డివిజన్ సుభాష్‌నగర్, కౌకుర్, మల్కా జిగిరి, ఈస్ట్ ఆనంద్‌బాగ్, సఫిల్‌గూడ చౌరస్తాల్లో చలివేంద్రాలను ఎమ్మెల్యే, ఎంబీసీ మాజీ చైర్మన్ నందికటి శ్రీధర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ ప్రభు త్వం పట్టించుకోకపోవడంతో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామ న్నారు. ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబితాకిశోర్, జవహర్‌నగర్ కార్పొ రేషన్ కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, జేపీసీ అధ్యక్షుడు వెంకన్న, పరశు రాంరెడ్డి, అంజయ్య, కరంచంద్, అనిల్‌కిశోర్, శ్రీనివాస్ గౌడ్, శోభగౌడ్, మధుసూదర్‌రెడ్డి, రుబీనా, నవనీత, లక్ష్మణ్‌యాదవ్, మోసిన్, ఖలీల్, చిన్నయాదవ్, కృష్ణ, శ్రీనివాస్, గణేష్, జనా ర్దన్, లింగమ్, కోటేష్, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఉప్పల్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

వివరాలు వెల్లడిస్తున్న సీపీఎం నేతల బృదం

ఉప్పల్ ఏప్రిల్ 2 : ఉప్పల్ చౌరస్తా నిత్యం ప్రయాణికులు, వాహనదారులు ఎదుర్కొటున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ(సీ పీఐ) నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఉప్పల్ ట్రాఫిక్ జోన్ 1 డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ మల్లారెడ్డికి సీపీఐ బృందం వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీఎస్.బోస్, సీపీఐ ఉప్పల్ నియోజక వర్గ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి సంయుక్తంగా మాట్లాడుతూ జీహెచ్ఎంసీ కార్యాలయానికి అనుకుని ఉన్న బస్టాప్‌లో జిల్లా సర్వీస్, సిటీ బస్సుల రద్దీ కారణంగా రోజూ వందలాది బస్సు లు ఆగడం వలన నిత్యం ఈ రోడ్డుపై ప్రయాణం చేసే సాధారణ ప్రజానీకం తీవ్ర అవస్థలు పడుతు న్నారని అన్నారు.

ట్రాఫిక్ పోలీసు యంత్రాం గం, పాలక అధి కార యంత్రాంగం ఈ ట్రాఫిక్ సమస్యపై నిర్లక్ష్యం చేయకుండా యుద్ధ ప్రాతిపదికన చర్చిం చాలని, ప్రభుత్వ రంగ సంస్థ అయి న సర్వే ఆఫ్ ఇండియా స్థలాన్ని ఉపయోగించి జిల్లా సర్వీస్ బస్సులను ఇక్కడ నుంచే నడిపేలా చొరవ తీసు కోవాలని సీపీఐ డిమాండ్ చేస్తుందన్నారు.ఈ అంశంపై త్వరలో సీపీఐ ఆధ్వర్యంల